www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

మంగళవారం 28, అక్టోబర్ 2025 | వెల: రూ.4/- | సంపుటి: 01 | సంచిక: 40 | పేజీలు: 04

Published From: Hyderabad | Editor: Mankali Tharun



**తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ** 2

# జూబ్లీహిల్స్‌లో పొలిటికల్ హీట్..

- సీఎం రేవంత్ బరిలోకి-5రోజుల రోడ్ షోలు
- మంగళవారం సినీ కార్మికుల అభినందన సభతో ప్రచార శ్రీకారం
- కేటీఆర్, హరీశ్ నియోజకవర్గం చుట్టేస్తున్నారు
- బీజేపీ మహా పాదయాత్ర: కిషన్ క్యాబినెట్ మీటింగ్‌కు దూరం
- కాంగ్రెస్‌కు ఒక్కో నేతకు 100 ఓటర్ల బాధ్యత
- పరస్పర ఫిర్యాదులు: కాంగ్రెస్ బీఆర్ఎస్
- పొన్నం ఆధ్వర్యంలో సీఎం ప్రచార ఏర్పాట్లు




హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 27:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం హీటెక్కింది. గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూడు ప్రధాన పార్టీలు-కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ-నాయకులు చెమటోడుస్తున్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్ కాళ్లకు బలపం కట్టుకుని నియోజకవర్గం మొత్తం ప్రచారం చేస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నుంచి ప్రచార రంగంలోకి దిగుతున్నారు. ఒక భారీ సభతోపాటు ఐదు రోజులు రోడ్ షోలు నిర్వహిస్తారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఇప్పటికే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. సీఎం ప్రచారం మంగళవారం యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, 24 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే అభినందన సభతో మొదలవుతుంది. నియోజకవర్గంలో సినీ కార్మికులు గణనీయ సంఖ్యలో ఉన్న నేపథ్యంలో ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టనున్నారు. అక్టోబర్ 31న వెంగళ్‌రావ్‌నగర్, సోమాజీగూడ డివిజన్లుబీ నవంబర్ 1న బోరబండ, ఎర్రగడ్డబీ నవంబర్ 4న షేక్‌పేట-1, రహమత్‌నగర్‌బీ నవంబర్ 5న షేక్‌పేట-2, యూసుఫ్‌గూడ డివిజన్లలో సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు రోడ్ షోలు నిర్వహిస్తారు. నవంబర్ 8, 9 తేదీల్లో అన్ని డివిజన్లు కవర్ చేస్తూ బైక్ ర్యాలీతో ప్రచారం ముగుస్తుంది. ముగింపు కార్యక్రమంలోనూ రేవంత్ పాల్గొనే అవకాశం ఉంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై హామీలిచ్చి ప్రజల్లో నమ్మకం కలిగిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం ప్రచార ఏర్పాట్లు, కార్యాచరణను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మంత్రుల క్వార్టర్స్‌లో సమీక్షించారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, డివిజన్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మిగతా 2లో..







జూబ్లీహిల్స్ నియోజకవర్గం

# నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎంఎల్ఎ యశస్వినీరెడ్డి విస్తృత ప్రచారం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ మచ్చ శ్రావణ్)-అక్టోబర్ 27:

**బోరబండ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంతో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు కూడగట్టిన యువ ఎంఎల్ఎ రాకతో జోరు పెరిగిన ప్రచారం**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విస్తృతంగా పర్యటించారు నిన్న బోరబండ డివిజన్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంటింటి ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలను కలుసుకొని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఆరు గ్యారంటీల అమలు తీరును వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని తెలిపారు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధిస్తే, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నవీన్ యాదవ్ మిగతా 2లో..





## మంత్రుల పనితీరుపై పూర్తి రిపోర్ట్

- సీఎం రేవంత్ హైకమాండ్‌కు సమర్పణ
- విడివిడిగా నివేదికలు..
- అవినీతి, వివాదాలు ప్రస్తావన
- రియల్టర్లు, బిల్డర్లతో దందాలు..
- ఆరోపణలు వివరణ
- శాఖల్లో కుటుంబ సభ్యుల జోక్యం
- ఫిర్యాదులు పెరిగాయి
- అధికారులపై పట్టు లేకపోవడం: సమీక్షలు అనాసక్తి
- టెండర్లు, కాంట్రాక్టుల్లో అవినీతి: ఆధారాలతో నివేదిక
- జిల్లాల్లో రాజకీయ వివాదాలు: ప్రజలతో సంబంధాలు దెబ్బ

2

# పురపాలికలకు నిధులు విడుదల

- విలీన గ్రామాల ప్రజలకు ఊరట
- రూ.239.40 కోట్లు మంజూరు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 27:

నిధుల లేమితో సతమతమవుతున్న పురపాలికలపైరాష్ట్ర ప్రభుత్వం కనికరం చూపింది. ఉమ్మడి జిల్లాలోని 13 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లల్లో అత్యవసర పనుల కింద అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.239.40 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూడిఎఫ్) కింద కేంద్రం నిధులు అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద మిగతా మొత్తాన్ని అందిస్తోంది. ఈ నిధులతో సీసీ రోడ్లు, మంచినీటి సౌకర్యాలతో పాటు డ్రైనేజీ, కమ్యూనిటీ భవనాల నిర్మాణం చేపట్టనున్నారు. నగర శివార్లలోని మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో కొంత కాలంగా ఎలాంటి అభివృద్ధి పనులూ జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కొరత ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నేతలు మిగతా 2లో..

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్



- బిజెపి స్కూల్లో శిక్షణ పొందిన రేవంత్
- బిఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది
- మేమూ కొన్ని పొరపాట్లు చేసినా.. మేలు చేశాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 27:

రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు మిగతా 2లో..



**మద్దతు ధరలతో పంటల కొనుగోళ్లు**

- కేంద్రమంత్రి చౌహాన్‌ను కోరిన తుమ్మల

2

